# పోషకాహారం ఆరోగ్యదాయకం. కలెక్టర్ దివాకర్ టిఎస్.






జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం... ప్రజల కోసం

ఖమ్మం

బుధవారం 7 అక్టోబర్ 2026 పేజీలు : 8





# అక్టోబర్ 8న ఖమ్మంలో జాబ్ మేళా

సద్వినియోగం చేసుకోవాలి.....

జిల్లా ఉపాధి అధికారి మాధవి

హరేకృష్ణ మూవ్మెంట్ చారిటీస్ ఫౌండేషన్, లెఅర్నెట్ స్కిల్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉద్యోగ ఎంపికలు

వివిధ పోస్టులకు రూ.18 వేల నుంచి రూ.80 వేల



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగం హరేకృష్ణ మూవ్మెంట్ చారిటీస్ ఫౌండేషన్, లెఅర్నెట్ స్కిల్స్ లిమిటెడ్ లలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అక్టోబర్ 8, 2026 గురువారం ఖమ్మంలోని టిటిడిసి, హెచ్పీ పెట్రోల్ బంక్ ఎదురుగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హరేకృష్ణ మూవ్మెంట్ చారిటీస్ ఫౌండేషన్‌లో వివిధ ఉద్యోగాలు హరేకృష్ణ మూవ్మెంట్ చారిటీస్ ఫౌండేషన్‌లో ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు హోటల్,ఫుడ్, హాస్పిటాలిటీ రంగంలో - మిగతా3లో




## ఈసారైనా అర్హులైన నిరుపేదలకు

# ఇందిరమ్మ ఇళ్లు దక్కేనా.?

మొదటి విడత అధికారుల సర్వేలో నష్టపోయిన నిరుపేదలు

రెండో విడతలోనైనా తమకు అవకాశం దక్కుతుందా.?

గతంలో అధికారులు చేసిన తప్పులు మళ్లీ జరుగుతాయా.?

ఈసారైనా అర్హులైన నిరుపేదలకు న్యాయం జరుగుతుందా.?

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మాకు న్యాయం చేయండి

నిర్లక్ష్యపు సర్వేలు చేసే అధికారులను పంపకండి

ఇల్లు లేకుండా ఉన్న మాకు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అర్హులుగా గుర్తించండి

ముక్తకంఠంతో కోరుతున్న ఇల్లు లేని నిరుపేదలు

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన భవిష్యత్

తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా పోషణ మాస ఉత్సవాలు

నాలుగు విభాగాల్లో అవగాహన కార్యక్రమాలు..

గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



## మధిర పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్

# సామినేని సుజాత ఆకస్మిక పర్యటన

22వ వార్డులో క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన

వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలని అధికారులకు హెచ్చరిక

యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశం.



## మధిర పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ఆకస్మిక పర్యటన



మధిర ప్రజా జ్యోతి మధిర మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత మంగళవారం విస్తృతంగా పర్యటించారు. వార్డులో నెలకొన్న స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఆమె ఈ పర్యటన చేపట్టారు. చైర్‌పర్సన్ వెంట మున్సిపల్ కమిషనర్ కె. శామ్యూల్ పాల్, మున్సిపాలిటీకి చెందిన వివిధ శాఖల అధికారులు ఉన్నారు. పర్యటనలో భాగంగా వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్య, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై ఆ వార్డు కౌన్సిలర్ దారా నాగార్జునను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ ఏరియాలో నల్లాల ద్వారా తాగునీరు రావడం లేదని గుర్తించి, వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, దెబ్బతిన్న డ్రైనేజీలలో పూడికతీత పనులను తక్షణమే చేపట్టాలని, దోమల బెడద నివారణకు వీధుల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ , దోమల మందు పిచికారీ చేయాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని సహించేది లేదని హెచ్చరించారు. ఎక్కడెక్కడ లైట్లు వెలగడం లేదో గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీలో ఏ సమస్య అయినా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి నిర్దేశిత గడువులోగా సమస్యను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ పర్యాటనలో మున్సిపల్ వివిధ శాఖల అధికారులు, డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లిపిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. ఏదులాపురం మున్సిపాలిటీలో 37 కుటుంబాలకు ఆర్థిక సాయం...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీలో సెప్టెంబర్ నెలలో మృతి చెందిన వారి కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున మొత్తం 37 కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటునిచ్చారు. ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ హాజరై బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో.. పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్టోబర్ 8న ఖమ్మంలో జాబ్ మేళా

-మొదటిపేజీ తరువాయి

సంబంధిత బ్యాక్ గ్రౌండ్‌తో ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన 21--30 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు అర్హులని జిల్లా ఉపాధి అధికారి తెలిపారు. 1--5 సంవత్సరాల అనుభవం ఉన్న వారికి ములకపల్లిలో ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు, నెలకు రూ. 20 వేల నుండి 35 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ ఇన్‌చార్జ్ పోస్టుకు హోటల్, ఫుడ్, హాస్పిటాలిటీ రంగంలో సంబంధిత బ్యాక్‌గ్రౌండ్‌తో ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన 21--35 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు, 5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ అనుభవంతో అర్హులని తెలిపారు. ములకపల్లి వర్క్ లొకేషన్ కాగా, నెలకు రూ. 20 వేల నుండి 35 వేల వేతనం ఉంటుందని పేర్కొన్నారు. మరో డిస్ట్రిబ్యూషన్ ఇన్‌చార్జ్ పోస్టుకు 21--30 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు, 1--3 సంవత్సరాల అనుభవంతో అర్హులని, వేతనం నెలకు రూ. 18 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని తెలిపారు. మెయింటెనెన్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు హోటల్, ఫుడ్, హాస్పిటాలిటీ రంగంలో సంబంధిత బ్యాక్‌గ్రౌండ్‌తో ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన 21--30 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు అర్హులు. 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ అనుభవం ఉన్న వారికి నెలకు రూ. 20 వేల నుండి 30 వేలు వేతనంతో ములకపల్లిలో ఉద్యోగ అవకాశం ఉంటుందని తెలిపారు. స్టోర్ ఇన్‌చార్జ్ పోస్టుకు హోటల్, ఫుడ్, హాస్పిటాలిటీ రంగంలో సంబంధిత అర్హత కలిగిన 21--35 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు, 3--5 సంవత్సరాల అనుభవంతో అర్హులని, నెలకు రూ. 25 వేల నుండి40 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. స్టోర్ హెల్పర్ పోస్టుకు 21--30 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు అర్హులని, 1--3 సంవత్సరాల అనుభవంతో నెలకు రూ. 18 వేలు నుండి 23,000 వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. క్వాలిటీ విభాగంలో అవకాశాలు క్వాలిటీ ఇన్‌చార్జ్ పోస్టుకు బ్యాచిలర్ ఇన్ ఫుడ్ టెక్నాలజీ విద్యార్హత కలిగిన 30--40 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు, 5--10 సంవత్సరాల అనుభవంతో అర్హులని తెలిపారు. ములకపల్లిలో విధులు నిర్వహించాల్సి ఉండగా, నెలకు రూ. 60 వేల నుండి 80 వేల వరకు వేతనం లభిస్తుందని పేర్కొన్నారు. క్వాలిటీ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు బ్యాచిలర్ ఇన్ ఫుడ్ టెక్నాలజీ విద్యార్హత కలిగిన 21--40 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు, 3--5 సంవత్సరాల అనుభవంతో అర్హులని, నెలకు రూ. 25 వేలు నుండి 40 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. క్వాలిటీ జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు బ్యాచిలర్ ఇన్ ఫుడ్ టెక్నాలజీ విద్యార్హత కలిగిన 21--30 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు, 1--3 సంవత్సరాల అనుభవంతో అర్హులని, నెలకు రూ. 20 వేలు నుండి 25 వేల వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. కుక్స్, చెఫ్స్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణులైన 21--30 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు, 5--10 సంవత్సరాల అనుభవంతో అర్హులని తెలిపారు. ములకపల్లిలో ఉద్యోగ అవకాశం ఉండగా, వేతనం అనుభవం, అర్హతల ఆధారంగా నిర్ణయించబడుతుందని పేర్కొన్నారు. ఐటీ, హెచ్ఆర్ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు

ఐటీ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు కంప్యూటర్/సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీతో పాటు సంబంధిత బ్యాక్‌గ్రౌండ్ కలిగిన 21--30 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు అర్హులని తెలిపారు. 1--3 సంవత్సరాల అనుభవం అవసరమని, ములకపల్లిలో ఉద్యోగం, నెలకు రూ. 20 వేల నుండి 30 వేల వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు ఏదైనా డిగ్రీ/ఎంబీఏతో పాటు సంబంధిత అనుభవం కలిగిన 21--30 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు అర్హులని తెలిపారు. 3--5 సంవత్సరాల అనుభవం అవసరమని, ములకపల్లిలో ఉద్యోగం, నెలకు రూ. 20 వేల నుండి 30 వేల వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. తెలర్నెట్ స్కిల్స్ లిమిటెడ్‌లో ఇన్ఫోసిస్ ద్వారా శిక్షణ, ప్లేస్‌మెంట్ ఇన్ఫోసిస్ ద్వారా శిక్షణ, ప్లేస్‌మెంట్ కోసం కూడా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి తెలిపారు. ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన 19--28 సంవత్సరాల వయస్సు గల పురుష, మహిళా అభ్యర్థులు ఈ అవకాశానికి అర్హులని పేర్కొన్నారు. జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థుల వయస్సు సాధారణంగా 19 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండాలని జిల్లా ఉపాధి అధికారి తెలిపారు. అయితే ప్రతి పోస్టుకు నిర్దేశించిన ప్రత్యేక వయోపరిమితి, విద్యార్హత, అనుభవాన్ని అనుసరించి అభ్యర్థులను ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో అక్టోబర్ 8, 2026 గురువారం ఉదయం 10.00 గంటలకు టీటీడీసీ , హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా, ఖమ్మంలో జరిగే జాబ్ మేళాకు హాజరుకావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, అవసరమైన జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని సూచించారు. అర్హత, అనుభవానికి అనుగుణంగా ఆయా సంస్థల ప్రతినిధులు అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం హెచ్ఆర్ ప్రతినిధులను 7075936289,9912465999 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ప్రైవేటు రంగంలో లభిస్తున్న ఈ ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలకు, విద్యార్హతలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు పొందాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం

### అంగన్వాడి సిడిపిఓ కృష్ణ శ్రీ



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో మండలస్థాయి అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ కృష్ణశ్రీ పాల్గొని, పోషకాహారం ప్రాధాన్యతపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కృష్ణశ్రీ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు సమతుల్యమైన పోషకాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు గ్రామాల్లో తల్లిదండ్రులకు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదల తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామూహిక శ్రీమంతము అన్నప్రాసన నిర్వహించారు వివిధ క్లస్టర్లకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు రకరకాల వంటకాలతో రుచికరమైన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను వండి ప్రదర్శించారు దీంతోపాటు అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు కావలసిన బోధనాపరమైన పరికరాలను కూడా ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ ఎంపీడీవో శారదా దేవి అంగన్వాడి సూపర్వైజర్స్ తోక సరిత బి ఎస్. మధులత లక్ష్మి అంగన్‌వాడీ టీచర్స్ సగుర్తి ఆశా మంగళపూడి బుజ్జమ్మ కొమ్మినేని మాధవి కర్నాటి కృష్ణకుమారి మందారపు రాజేశ్వరి సీతామహాలక్ష్మి ఉమా అరుణ నాగమణి తదితరులు పాల్గొన్నారు

## ముచ్చవరంలో పోషణ సందడి




**కల్లూరు, అక్టోబర్ 06 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలం కేంద్ర పరిధిలో ముచ్చవరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో 9వ జాతీయ పోషణ కార్యక్రమాన్ని సెక్టార్ సూపర్వైజర్ జె. సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు బాలింతలు శిశువులకు పోషక ఆహారం మాతా శిశు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం ఇతర సేవలను లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ సూచించారు. అలాగే బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను వివరించి బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గర్భిణుల శ్రీమంతం నూతనంగా విద్యాభ్యాసం ప్రారంభిస్తున్న విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శీలం కోటేశ్వరమ్మ ఎం పి యు పి ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు షేక్ చాంద్ సాహెబ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అర్హులైన గర్భిణీలు బాలింతలు శిశువులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కె శ్రీనివాసరావు అంగన్వాడీ టీచర్లు జ్యోతి శైలజ సులోచన గ్రామ మహిళా సమైక్య అధ్యక్షురాలు విజయలక్ష్మి అంగన్వాడీ ఆయాలు పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంకుర ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం పట్టణంలోని అంకుర ఆసుపత్రిని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.రామారావు మంగళవారం ఆకస్మికంగా సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో భాగంగా ఆసుపత్రిలోని రికార్డులు,లేబొరేటరీ (ల్యాబ్),స్కానింగ్ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.రోగులకు అందుతున్న సేవలు, ల్యాబ్ పరీక్షల ప్రమాణాలు, స్కానింగ్ సేవల వివరాలతో పాటు సంబంధిత రిజిస్టర్లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. రామారావు మాట్లాడుతూ ఆసుపత్రిలో నిర్వహించే ప్రతి విభాగం ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉండాలని,అన్ని విభాగాల రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నమోదు చేస్తూ,రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని.ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాన్ని తప్పనిసరిగా పాటించాలని., నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యాజమాన్యానికి స్పష్టం చేశారు.ఈ తనిఖీ సమయంలో అంకుర ఆసుపత్రి మేనేజర్ రామారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# భర్త అనారోగ్యంతో మనస్తాపం.. ఉరి వేసుకొని విష్ణు ప్రియ మృతి

### కిష్టారం అంబేద్కర్‌నగర్ బీసీ కాలనీలో ఘటన.. కేసు నమోదు

**సత్తుపల్లి అక్టోబరు06(ప్రజా జ్యోతి)** భర్త అనారోగ్యం.. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు.. పిల్లల చదువులు, వైద్య ఖర్చుల భారం.. వెరసి ఓ మహిళ తీవ్ర మనస్తాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్‌నగర్ బీసీ కాలనీలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ పరిస్థితులపై ఆందోళనతోనే ఆమె ఈ నిర్ణయానికి పాల్పడి ఉండవచ్చని కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. కాలనీకి చెందిన ఇమ్మడిబోయిన వెంకటనారాయణ కిష్టారం సింగరేణి కార్యాలయంలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. ఆయన భార్య విష్ణుప్రియ (35) సత్తుపల్లిలోని కేబుల్ టీవీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా వెంకటనారాయణ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవల ఆయనను విష్ణుప్రియ సత్తుపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షల్లో గుండె, కాలేయ సంబంధిత సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు గుర్తించిన వైద్యులు మెరుగైన వైద్యానికి ఖమ్మం తరలించాలని సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇప్పటికే ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు ఉండటంతోపాటు ఇద్దరు ఆడపిల్లల చదువులు, భర్త వైద్యానికి అయ్యే ఖర్చులపై విష్ణుప్రియ ఆందోళన చెందుతున్నట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో భార్యా భర్త ఆర్థిక పరిస్థితులపై చర్చించిన అనంతరం ఇంట్లోకి వెళ్లిన ఆమె కొద్దిసేపటి ఉరి వేసుకున్నది. గమనించిన కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా అప్పటికే అపస్మారక స్థితిలో కనిపించారు. భర్త వెంకటనారాయణ స్థానికుల



సహాయంతో ఆమెను హుటాహుటిన సత్తుపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

**కుటుంబానికి మట్టా దయానంద్ పరామర్శ**

విష్ణుప్రియ మృతదేహాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ విజయకుమార్ పరిశీలించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆమె మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీ రయ్యారు. కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉరి వేసుకున్న ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**సత్తుపల్లి అక్టోబర్06(ప్రజా జ్యోతి)** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు,ఆ గ్రామానికి చెందిన బూరుగు శ్రీలతకు మంజూరు చేయగా, నిర్మాణం పూర్తి అయిన తర్వాత ప్రారంభోత్సవ సందర్భంగా ఆమె డాక్టర్ మట్టా ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసి, కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి,రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి ఫోటోలు యజమానులకు అందించి, కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరగా నిర్మాణం చేసినందుకు వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీలోనే లబ్ధి పొంది, అభివృద్ధి చెందాలని తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పసుపులేటి మురళి రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను, అదే గ్రామానికి చెందిన షేక్



ఖలీల్ రెహమాన్ వారి కుమార్తె షేక్ రుతియా బేగం ద్విచక్ర వాహనం నుండి పడిపోవడంతో వారిని పరామర్శించి,ఆరోగ్య స్థితిగతులపై తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు,సలహాలు అందజేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

# ఇ యు,ఎన్ఎంయు, టీఎంయూ, టీజేఏసీ కూటమి మేనిఫెస్టో విడుదల

**ప్రజా జ్యోతి మధిర, అక్టోబర్ 6:** 09-10-2026న జరగనున్న టి జి ఎస్ ఆర్ టి ఎస్ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర డిపో వద్ద ఇ యు,ఎన్ఎంయు టీఎంయూ,టీజేఏసీ, కూటమి ఎన్నికల మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాన్ని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తిమ్మినేని రామారావు విడుదల చేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ తిమ్మినేని రామారావు మాట్లాడుతూ,ఆర్టీసీ కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత,కార్మికుల సంక్షేమం,పెండింగ్ సమస్యల పరిష్కారం, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం,మాస్టర్ పే స్కేల్ అమలు, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం తదితర కీలక అంశాలను మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు తెలిపారు.కార్మికుల సమస్యలను కేవలం ఎన్నికల సమయంలో ప్రస్తావించడం కాకుండా, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించడం, కార్మికుల హక్కుల పరిరక్షణకు సంఘటితంగా ముందుకు సాగడం తమ కూటమి లక్ష్యమని తెలిపారు. రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల సమస్యలు, హక్కులు,సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకొని మేనిఫెస్టోను రూపొందించినట్లు పేర్కొన్నారు.కార్మికుల హక్కుల సాధన కోసం




నిరంతర పోరాటం -- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే లక్ష్యం అనే నినాదంతో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.అరుణకుమారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.రామచంద్ర రావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బెజవాడ రవిబాబు మధిర డిపో అధ్యక్షులు ఎం .వెంకటేశ్వర్లు, డిపో కార్యదర్శి ఎస్.కే. నాగుల్ మీరా ఇ యు,ఎన్ఎంయు, టీఎంయూ,టి జేఏసీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి (సిపియం, సిపిఐ, సిపిఐ యంఎల్ మాస్ లైన్, సిపిఐ యంఎల్ న్యూడెమోక్రసీ,

**అమ్ఆద్మీ,తెలంగాణ జనసమితి, సిపిఐ)**

**జిల్లా స్థాయి భారీ ర్యాలీకి పిలుపు**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ సేవ్ డెమోక్రసీ వీక్ -- ఓటు బచ్చావ్ , దేశ్ బచ్చావ్ కార్యక్రమాల్లో భాగంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో 08-10-2026, గురువారం ఉదయం 10:00 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుంచి జెడ్ పి సెంటర్ లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ కలదు కావున ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ముఖ్య నాయకులు,ప్రజాస్వామిక వాదులు,ప్రస్తుత, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ, ఆలయ కమిటీ చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, బ్లాక్,మండల, పట్టణ అధ్యక్షులు, ప్రస్తుత,మాజీ కౌన్సిలర్లు,ప్రస్తుత మాజీ పిఏసిఎస్ చైర్మన్లు,పాలకమండలి సభ్యులు సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీపీలు,మాజీ ఎంపీటీసీలు, గ్రామశాఖ,పట్టణ వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల మండల,గ్రామ అధ్యక్షులు,కమిటీ, ఐ యన్ టి యు సి,మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,సేవాదళ్, ఎస్సీ సెల్,ఓబీసీ సెల్, ఎస్టీ సెల్,మైనారిటీ సెల్, కిసాన్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ,సోషల్ మీడియా కన్వీనర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పత్రికా ముఖంగా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అదే విధంగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులు,ప్రజాప్రతినిధులుమండల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై ర్యాలీలో పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయాలని, అదే విధంగా ప్రతి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ,శ్రేణులు అందరు ఉదయం 10:00 గంటలకు ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ వద్దకు అందరూ సమయానికి చేరుకోవాలి అని పత్రికా ముఖంగా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

## మాజీ ఉప రాష్ట్రపతి అభినందనలు పొందిన చిత్రకారుడు పిచ్చయ్య



**సత్తుపల్లి అక్టోబర్06(ప్రజా జ్యోతి)** ఒంగోలు పట్టణ 150 వసంతాల ప్రస్థానం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో జరిగిన చిత్రలేఖన పోటీలలో,సత్తుపల్లి ప్రాంత ప్రముఖ చిత్రకారుడు పల్లం పిచ్చయ్య ద్వితీయ బహుమతిగా పదివేల రూపాయలు అందుకున్నారు. ఈ సందర్భంగా పిచ్చయ్యను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభినందనలు అందచేశారు.ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ పోటీలో ఒంగోలు ప్రాంతానికి చెందిన ప్రముఖవ్యక్తులు, కట్టడాలు, వారసత్వ సంపద,సంస్కృతి, వివిధ సంఘటనలు ఇతి వృత్తాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో చిత్రలేఖన పోటీలను ఇటీవల నిర్వహించారు.వీటన్నిటి సమ్మేళనంగా పిచ్చయ్య గీసిన చిత్రం ద్వితీయ బహుమతి సాధించి వెంకయ్య నాయుడు ప్రత్యేక ప్రశంశలు పొందింది. సోమవారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో పిచ్చయ్య బహుమతి స్వీకరించారు. ఈ సందర్భంగా పిచ్చయ్యను సృజన సాహితీ సమాఖ్య అభినందనలు తెలియజేశారు.

## గంగారంలో ఘనంగా పోషణ్ మాసోత్సవాలు



**సత్తుపల్లి అక్టోబర్06(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామంలో పోషణ్ మాసోత్సవాలను మంగళవారం అంగన్వాడి సూపర్వైజర్ ఇమ్మడి పద్మ, టీచర్లు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భిణీలు,బాలింతలు, పిల్లలు, తల్లులకు ,ప్రోటీన్ ఫుడ్ తక్కువ ఖర్చుతో ఎలా తయారు చేసుకోవాలనేది అవగాహన కల్పించారు. మన పరిసర ప్రాంతాల్లో దొరికే పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు తక్కువ ఖర్చులు లభించే వాటితోనే ప్రోటీన్ ఫుడ్ పై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించినారు. గర్భిణిగా నమోదు అయిన దగ్గరనుంచి అంగన్వాడి సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలని, అన్ని పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించుకుంటే సుఖ ప్రసవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం,ఆశా వర్కర్, టీచర్లు జ్యోతి,లలిత, విజయలక్ష్మి, సీత,గంగాభవాని, కాంతా దేవి, పుష్ప, చిన్నారులు పాల్గొన్నారు.

# హమాలీలను విస్మరిస్తే సహించం ఎన్నికల హామీలు తక్షణమే అమలు చేయాలి

## ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు

**కామేపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 6** కామేపల్లి మండలం ; హమాలీ కార్మికులను విస్మరిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో అమాలీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆల్ అమాలిలీ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు అమాలీల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు మంగళవారం కామేపల్లి లో సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను వాస్ అధ్యక్షతన జరిగిన హమాలీ వర్కర్స్ సమావేశంలో నవీన్ రెడ్డి మాట్లాడుతూ హామీలు కార్మికుల కోసం ప్రత్యేక హెల్పర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. జిల్లాలోని హామాలీకార్మికులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేసి అసంఘటిత కార్మికులుగా నమోదు చేయడంతో పాటు సామాజిక భద్రత పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు అమాలి కార్మికులందరికీ హెల్త్ కార్డులు జారీచేసి ఉచిత వైద్య సేవలు ప్రమాద బీమా సహజమరణ పరిహారం అంటే ప్రయోజనాలు కల్పించాలని కోరారు 55 సంవత్సరాలు పైబడిన హమాలీ కార్మికులకు నెలకు కనీసం 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇల్లు లేని అమాలి కార్మికులకు ప్రభుత్వమే భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు



నిర్మించి ఇవ్వాలని అన్నారు పని ప్రదేశంలో మంచినీరు విశ్రాంతి గదులు మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 25 లక్షల ప్రమాద భీమా పరిహారం అందించాలని డిమాండ్ చేశారు ఐఎల్ఓ తీర్మానాల ప్రకారం 50 కిలోలకు పైగా బరువున్న బస్తాలను నిషేధించాలని కోరారు అమాలి కార్మికుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా అమాలి నగర ఏర్పాటు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వాలని నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు అమాలీల హక్కుల సంక్షేమ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కూచిపూడి నరేష్, అమ్మాలి వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు ముత్తయ్య. రాము గోపయ్య మహేష్ రాజు రఘు తదితరులు పాల్గొన్నారు

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన భవిష్యత్

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 6 ప్రజా జ్యోతి:** మండలంలో సమగ్ర శిశు అభివృద్ధి పథకం(ఐసిడిఎస్) ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని నాలుగు విభాగాల పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. పోషకాహార లోపాన్ని నివారించడం, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించడం లక్ష్యంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తిరుమలాయపాలెం విభాగంలో సూపర్వైజర్ ఎం. సావిత్రి, పాతర్లపాడు విభాగంలో సూపర్వైజర్ టి. సావిత్రి, సుబ్లేడు విభాగంలో సూపర్వైజర్ టి. లక్ష్మి, కాకరవాయి విభాగంలో సూపర్వైజర్ ఎండీ. సాదియా ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆయా విభాగాల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు పోషకాహార ప్రాధాన్యతను వివరిస్తున్నారు. ఈ సందర్భంగా సుబ్లేడ్ విభాగం సూపర్వైజర్. టీ లక్ష్మి మాట్లాడుతూ... చిన్నారుల భవిష్యత్ ఆరోగ్యం వారి బాల్య దశలో అందే పోషకాహారంపైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుందని తెలిపారు. పిల్లలకు కేవలం కడుపు నిండే ఆహారం కాకుండా శరీరానికి అవసరమైన పోషక విలువలు కలిగిన ఆహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేయాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వైద్యుల సూచనల మేరకు పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే శిశువు ఆరోగ్యకరంగా ఎదిగే అవకాశం ఉంటుందని వివరించారు. బాలింతలు శిశువుకు తల్లిపాలను అందించడంతో పాటు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. చిన్నారుల బరువు, ఎదుగుదలపై అంగన్‌వాడీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని, పిల్లల్లో పోషకాహార లోపం లక్షణాలు కనిపిస్తే వెంటనే గుర్తించి సంబంధిత వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని లక్ష్మి సూచించారు. పిల్లల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు కూడా అంగన్‌వాడీ సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని కోరారు.



**అంగన్‌వాడీ కేంద్రాలే అవగాహనకు వేదికలు..**

పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార ప్రదర్శనలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, చిన్నారుల ఎదుగుదల పరిశీలన, తల్లులకు పోషకాహార సూచనలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పరిసర ప్రాంతాల్లోని మహిళలు, తల్లిదండ్రులకు సులభంగా లభించే పోషక ఆహార పదార్థాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. పిల్లల శారీరక ఎదుగుదలతో పాటు మానసిక వికాసానికి కూడా సమతుల ఆహారం ఎంతో అవసరమని సూపర్వైజర్లు వివరించారు. పరిశుభ్రమైన నీటిని వినియోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం వంటి అలవాట్లను చిన్నారుల్లో పెంపొందించాలని సూచించారు. మండలంలోని నాలుగు విభాగాల్లో జరుగుతున్న పోషణ మాస కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సూపర్వైజర్ల పర్యవేక్షణతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఆశా కార్యకర్తలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొంటున్నారు.

## కామేపల్లిలో పశుపోషణ పై రైతులకు అవగాహన

### కన్నెకల్లులో ఐ సి ఏ ఆర్, ఎన్.ఎం.ఆర్.ఐ సంయుక్త ఆధ్వర్యంలో మెగా పశు వైద్య శిబిరం



**కామేపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 6** కామేపల్లి మండలంలో పశు పోషణ పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేందర్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి. నాగులు సూచించారు . కామేపల్లి మండలం పొన్నెకల్లులో ఐసిఏఆర్ ఎన్ఆర్ఐ సంయుక్త ఆధ్వర్యంలో మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు పాడి పశువులు, మేకలు, గొర్రెలకు పశు వైద్యం సేవలు అందించారు. డాక్టర్ కిషోర్, డాక్టర్ రమేష్ బాబు మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## హ్యాండ్ పంపులను రిపేర్ చేపిస్తున్న ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయె లుసి



**కామేపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 6** కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామపంచాయతీ యందు బీసీ కాలనీలో హ్యాండ్ పంపు చెడిపోవడంతో హ్యాండ్ పంపు రిపేరు చేయించిన సర్పంచ్ మరియు బీసీ కాలనీలోని డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా బ్లీచింగ్ చెల్లించడం మరియు కాలువలు తీయించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ఈపి అనురాధ మెకానిక్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ ఎరువుల పంపిణీ విజయవంతం, పకడ్బందీగా ఎరువుల సరఫరా

గత ఖరీఫ్ తో పోల్చుకుంటే 35 వేల టన్నుల వాడకం తక్కువఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల పంపిణీ విజయవంతంగా జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా ముందస్తుగానే ఎరువులను పొజిషన్ చేయడం, షిప్‌మెంట్లను వేగంగా రాష్ట్రానికి తీసుకురావడం, ఫెర్టిలైజర్ యాప్ ద్వారా పంపిణీని పర్యవేక్షించడం వంటి చర్యలతో ఎరువుల పంపిణీని సక్రమంగా నిర్వహించామని మంత్రి పేర్కొన్నారు.

# ఈసారైనా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు దక్కేనా.?

**బోనకల్, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు దక్కేనా అంటూ నిరుపేదలు ఎదురుచూస్తున్నారు. మొదటి విడతలో నిరుపేదలు పూరి గుడిసె, రేకుల షెడ్లలో ఉంటూ అర్హులై కూడా ఇల్లు రాక చాలా ఇబ్బందులు పడ్డ సంఘటనలు ఉన్నాయి. వర్షాకాలం వస్తే ఆ ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఉన్నా సరే అధికారుల సర్వేలో వారి పేర్లు రాకపోవడం చాలా బాధాకరమైన విషయం అంటూ ఆవేదన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామంటూ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ ఆశతోనే అర్హులైన నిరుపేదలు ఇల్లు వస్తాయంటూ ఆశపడ్డారు. కానీ అధికారుల సర్వేలో చాలా లోపాలు జరిగాయి అంటూ అర్హులైన నిరుపేదలు అంటున్నారు. కాబట్టి మాలాంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మా పేరు లేకుండా జరిగిందని నిరాశ పడ్డారు. ప్రస్తుతం ప్రకటించే రెండో విడతలోనైనా మాలాంటి నిరుపేదలకు ఇల్లు వస్తాయా రావా అనేది నిజమైన నిరుపేదలకు అర్థం కాని పరిస్థితి ఉంది. గతంలో పూరి గుడిసె, రేకుల షెడ్లలో ఉంటూ వర్షాకాలం వస్తే ఉండలేని పరిస్థితిలో అద్దె ఇండ్లలో ఉంటూ కాలం గడిపారు. ప్రభుత్వం మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాను విడుదల చేసిన తర్వాత మాకు ఇల్లు వస్తాయని ఆశపడ్డారు. ప్రభుత్వం గ్రామాలలో ఇల్లు లేని అర్హులైన నిరుపేదలను గుర్తించాలని అధికారులను సర్వే చేయమని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో గ్రామాలలో అధికారుల సర్వే లలో చాలా అవకతవకలు జరిగాయి అంటూ ఇల్లు లేని నిరుపేదలు బహిరంగంగానే అంటున్నారు. సర్వే చేసిన అధికారులు వారి ఇళ్లకు వెళ్లిన తర్వాత మీరు అద్దె ఇంట్లో ఉంటున్నారు కాబట్టి అద్దెకు ఉండే ఇంటిదగ్గర ఫోటో తీస్తామంటూ అర్హులైన వారిని అన్న సంఘటనలు కూడా ఉన్నాయి. కానీ వాళ్లు ఉండే పూరి గుడిసె, రేకుల షెడ్ల వద్ద అధికారులు ఫోటోలు తీస్తే మాకు మొదటి విడతలోనే ఇల్లు వచ్చేవని, అధికారులు చేసిన నిర్లక్ష్యపు సర్వే వలన అసలైన నిరుపేదలకు ఇల్లు రాకుండా పోయాయని అంటున్నారు. కానీ అధికారులు సర్వేలలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై నిజమైన అర్హులైన నిరుపేదలు ఇందిరమ్మ ఇల్లు రాక చాలా నిరుత్సాహపడ్డారు. అసలు విషయం ఏమిటంటే సర్వే చేసిన అధికారులు కూడా తూతూ మంత్రంగా సర్వేలు నిర్వహించి అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికే మొదటి ప్రాధాన్యత ఇచ్చి నిజమైన నిరుపేదలకు నష్టపరిచారు అంటూ సర్వే చేసిన అధికారులపై ఇందిరమ్మ ఇల్లు రాని నిరుపేదలు మండిపడుతున్నారు. మొదటి విడతలో నిరుపేదలైన అర్హులను అణగదొక్కి అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికే అర్హుల జాబితాలో ప్రకటించి అధికారులు కూడా తప్పుడు సర్వేలు చేసి నిరుపేదలకు ఇల్లు రాకుండా నిరుత్సాహపరిచారు అంటూ ఆవేదనతో చెబుతున్నారు. నిర్లక్ష్యపు సర్వేలు చేసే అధికారులను పంపకుండా నిజమైన నిరుపేదలుగా గుర్తించి సర్వేలు చేసే అధికారులను పంపితే నిరుపేదలకు న్యాయం జరుగుతుందంటూ ఆవేశంతో అంటున్నారు. మొదటి విడతలో పేరుకే అధికారులు సర్వే చేశారంటూ మండలంలోని అన్ని పంచాయతీలలో ఇందిరమ్మ కమిటీ , అధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జరిగాయంటూ గతంలో నష్టపోయిన నిరుపేదలు బహిరంగంగా అంటున్నారు. మొదటి విడతలో తమకు అన్యాయం జరిగిందనీ, రెండో విడతలోనైనా తమకు న్యాయం జరగాలని వేడుకుంటున్నారు. కాబట్టి ఇకనైనా రాజకీయాలకతీతంగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నిజమైన, అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిరుపేదలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## మానవసేవే మాధవసేవ

### వృద్ధులకు అన్నదానం చేస్తున్న మద్దు వినయ్ కుమార్



**కామేపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 6** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన మద్దు సతీష్ బాబు-నాగమణి వారి పెద్ద కుమారుడు మద్దు వినయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు మరియు వృద్ధులకు ఒకపూటైనా భోజనం పెట్టాలని సంకల్పంతో అనాధలకు మరియు వృద్ధులకు, వికలాంగులకు వారి దగ్గరికి వెళ్లి భోజనాలను, మరియు వాటర్ బాటిల్ ను అందించి వారికి సహాయం చేయడం జరిగింది ఇలా సహాయం చేయడంలో మనసుకు ఎంతో ఆనందంగా ఉందని వాళ్ళు సంతోషంగా వ్యక్తపరిచారు

## పోషకాహారం ఆరోగ్యదాయకం.

## కలెక్టర్ దివాకర్ టిఎస్.



**కారేపల్లి అక్టోబర్ 06, (ప్రజా జ్యోతి):** పోషకాహారం ప్రతి ఒక్కరికి ఆరోగ్య దాయకమని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. మంగళవారం జాతీయ 9వ పోషక మాసం సందర్భంగా సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐసీడిఎస్ సిబ్బంది తయారు చేసిన పోషిక ఆహార పదార్థాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషక ఆహారం తీసుకోవడం వలన ప్రతి ఒక్క గర్భిణీ మహిళా, తల్లులు, పిల్లలు ఆరోగ్యదాయకంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలతో మాట్లాడుతూ ఈ పోషకాహారము ఐసిడిఎస్ సిబ్బంది మీకు ఇస్తున్నారా మీరు ఈ ఆహారాన్ని వినియోగించు కుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు.ఐసిడిఎస్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని క్రమం తప్పకుండా మహిళలకు పిల్లలకు అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సామూహిక అక్షరభాషం కలెక్టర్ చేదుల మీదుగా నిర్వహించారు. అనంతరం పలువురు పలు సమస్యలపై దరఖాస్తులు అందజేశారు దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఎంపీ ఓ, ఎంపీడీవో, ఎమ్మార్వో లకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలో గల కస్తూరిబా బాలికల పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవనమును పరిశీలించారు. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంపై అడిగి తెలుసుకున్నారు వారికి కంప్యూటర్ పరిజ్ఞానం పై పలు సూచనలు చేశారు. కస్తూరిబా సిబ్బందికి పిల్లలకు విద్యాబుద్ధులు సరైన భోజన సదుపాయాలు కల్పించాలని ఎస్ఓ ఝాన్సీ సౌజన్యకు అధ్యాపక బృందానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వి. వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బి. పద్మ,ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, ఎంఈఓ డీ. జయరాజు,, హౌసింగ్ ఏఈలు బి.నాగేంద్రబాబు, బి. స్వప్న, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన సంఘం నాలుగో మహాసభ జయప్రదం చేయండి..

**పాలేరు డివిజన్ అధ్యక్షులు భూక్య నాగేశ్వరరావు**

**అక్టోబర్ 10 న ఛలో హైదరాబాద్**



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** అక్టోబర్ 10 వ తేదీన జరిగే తెలంగాణ గిరిజన సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు భూక్య నాగేశ్వరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని దుయ్యబట్టారు. రైతన్నలకి కేంద్ర ప్రభుత్వం ఎరువులు సక్రమంగా అందించాలని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని, గిరిజనులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని, తక్షణమే గిరిజన మహిళలకు 2500 రూపాయలు ఇవ్వాలని,ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలనే తదితర డిమాండ్ల సాధనకై తలపెట్టిన ఛలో హైదరాబాద్ కు నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఏ ఎస్ సి డి ఓ

**విద్యార్థినిల కు బ్లాంకెట్ల పంపిణీ**



**బోనకల్, అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల సంక్షేమ వసతి గృహాన్ని మధిర ఇంచార్జ్ అసిస్టెంట్ ఎస్ సి డి ఓ అధికారి కొత్త వెంకటేశ్వర్లు మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినీలతో మమేకమై విద్య ,వసతి గృహానికి సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ప్రభుత్వం అందించిన బ్లాంకెట్ లను విద్యార్థినీలకు పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, నాణ్యమైన సౌకర్యాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జి వినోద , హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చని వరి పైర్లు తాగుతున్న గోదావరి జలాలు

**కుంచపర్తికి గోదావరి జలకళ**



**వేంసూరు అక్టోబర్ 6 ప్రజా జ్యోతి న్యూస్** వేంసూరు మండలం తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు రాష్ట్రంగా ఉంది ఈ మండలం దాటిన తర్వాత ఆంధ్ర రాష్ట్రం వస్తుంది అయితే అత్యధికంగా కరువు ప్రాంతంగా ఒకప్పుడు ప్రసిద్ధి చెందిన వేంసూరు మండలంలో పంటలన్నీ కూడా ఎక్కువగా వర్షాలు మీద ఆధారపడి ఉంటాయి ఇటీవల కాలంలో ఈ మధ్య బోరు బావులు వల్ల కూడా మెట్ట ప్రాంతాల్లో రైతులు పంటలు వేసుకోవడం ప్రారంభించారు మొత్తానికి వేంసూరు మండలం చెరువులు మరియు వర్షాధారం మీద ఆధారపడి పంటలు పండుతాయి అయితే ఈ వర్షాలు రాకపోతే పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంది ప్రభుత్వం వారు ఆలోచింపజేసి గోదావరి జలాలు తీసుకురావాలి అనే ఉద్దేశం తో పని చేస్తుంది తుమ్మల నాగేశ్వరావు మంత్రి హయాంలో గోదావరి జలాలు మండలానికి తీసుకురావడానికి కృషి చేశారు మండలానికి గోదావరి జలాలు రావడం అనేది ఒక కలగా ఉండే ఈ యొక్క పరిస్థితి ని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తీర్చాలని ఆ ప్రాంతం యొక్క రైతులు అభిప్రాయపడుతున్నారు అలానే నిన్న మొన్న ప్రాంతంలో కుంచపర్తి పరిధిలోని గోదావరి జిల్లాలు వచ్చి ఇప్పుడు పంట మధ్యస్థంగా ఉన్న సమయంలో సరైన సమయానికి నీళ్ల అవసరమైన పరిస్థితుల్లో గోదావరి జలాలు వచ్చి కుంచపర్తి కాలువను తాగటంతో పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు సరైన సమయానికి ఈ గోదావరి జలాలు కుంచపర్తి పరిసర ప్రాంతాల్లో వచ్చి ఆ వరి పైరులు తాకటం పట్ల రైతులు కళ్ళలో ఆనందం వెలువిరిసింది ఈ విధంగా కుంచపర్తి గ్రామానికి గోదావరి జిల్లాల రావటం పట్ల ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారు

# అప్పారావు కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ, ఆర్థిక సాయం...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్డు 28వ వార్డుకు చెందిన కోసూరి అప్పారావు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సాయం అందించడంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని విధాలా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, నూకల రామ్మోహన్ రెడ్డి, కొట్టం శిరీషా రంజిత్ రెడ్డి, ప్రదుమ్న చారి, మిర్యాల నరుణ్ తేజ్, రెబ్బగొండ్ల గోపీ, అక్కినేపల్లి దేవయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

# అతిధి ఉపాధ్యాయుల నియమం కొరకు దరఖాస్తులు ఆహ్వానం.

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలం లోని పి ఎం శ్రీ ఎస్ ఆర్ ఆర్ ఎం జి హెచ్ ఎస్ బనిగండ్లపాడు పాఠశాల యందు గెస్ట్ స్పెషల్ ఎడ్యుకేటర్ల నియామకం కొరకు ది 3 -10 -2026 నుండి 8 -10- 2026 సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. 2026 -27 విద్యా సంవత్సరంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విద్య కోసం ఈ నియామకం జరుగుతుందని అభ్యర్థులు స్పెషల్ ఎడ్యుకేషన్ లో బిఈడి అర్హత కలిగి ఉండాలని,స్థానికత ఆధారంగా నియామకం ఉంటుందని తెలిపారు. సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్ర అధికారులు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నియామకం జరుగుతుందని,నవంబర్ నుండి మార్చి నెల వరకు 5 నెలలు పాటు, 16500 రూపాయలు చొప్పున వేతనం చెల్లించబడునని తెలిపారు.తగిన విద్యార్హతల ధ్రువీకరణ కాపీలతో ఎనిమిదో తారీకు సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తు చేయాలని తెలియజేశారు.

# పదోన్నతి పొందిన ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ సలీమ్‌ను ఘనంగా సన్మానించినమధిర ప్రెస్ క్లబ్




**మధిర ప్రజా జ్యోతి** ఇటీవల ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన మహమ్మద్ సలీమ్ పదోన్నతి పొంది అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా సన్మానించారు. మధిర రూరల్ సర్కిల్ కార్యాలయంలో సీఐ మధు సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు నాళ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు జీవీ, కార్యదర్శి అరుణ్ ఆధ్వర్యంలో సలీమ్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు విధుల్లో నియమ నిబంధనలు పాటిస్తూ, అంకితభావం, నిజాయితీగా పనిచేశారని అందరితో స్నేహభావంతో ఉండేవాడని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉప కోశాధికారి శ్రీధర్, ప్రచార కార్యదర్శి అర్జున్, సహాయ కార్యదర్శి వాసు, బాణాల శంకరాచారి, కార్యవర్గ సభ్యులు జయశీలుడు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి పైచర్యలు దిశగా అడుగులు

**హైదరాబాద్ :** తెలంగాణలో పాడి కౌశిక్ రెడ్డిపై ఎథిక్స్ కమిటీ విచారణ హాట్ టాపిక్‌గా మారింది. కౌశిక్ రెడ్డి వ్యవహారశైలిపై అసెంబ్లీలో వచ్చిన ఫిర్యాదులు, తదనంతరం చోటుచేసుకుంటున్న పరిణామాలు కలకలం రేపాయి. ఈ అంశంపై విచారణ జరపాల్సిందిగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఎథిక్స్ కమిటీని ఆదేశించారు. దీనిపై విచారణ చేపట్టిన ఎథిక్స్ కమిటీ పాడి కౌశిక్ రెడ్డిని విచారణకు ఆదేశించింది. అయితే ఇప్పటికే పలు మార్లు తనకు గడువు కావాలంటూ పాడి కౌశిక్ రెడ్డి లేఖలు రాస్తూ వచ్చారు. అయితే ఎథిక్స్ కమిటీ రేపటి వరకూ గడువు ఇవ్వడంతో.. తదుపరి ఎలాంటి పరిణామాలు జరుగుతాయనేది ఆసక్తి రేపుతోంది.అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రవర్తన హుందాగా ఉండాలనే నిబంధనలున్నాయి.

# బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే.



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అశ్విని ఆధ్వర్యంలో మంగళ వారం ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ అక్టోబర్ 1 నుంచి 31వ తేదీ వరకు రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం గా నిర్వహించడం జరుగుతుందని, మహిళలలో వచ్చే రొమ్ము క్యాన్సర్ గురించి ఆశా కార్యకర్తలు,సిబ్బంది గ్రామాలలో ఉన్న మహిళకు అవగాహన కల్పించడంలో భాగంగా ముందుగా గుర్తించడం,40 ఏళ్లు దాటిన మహిళలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి, రొమ్ముల్లో గడ్డలు, అసాధారణ రక్త స్రావం లేదా ఇతర మార్పులు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని, తొలి దశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స ద్వారా వ్యాధి నివారించ వచ్చని తెలిపారు. సమావేశం అనంతరం సిబ్బంది మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ వెంకట్ లాల్, సి హెచ్ ఓ కాంతమ్మ, హెడ్ నర్సింగ్ ఆఫీసర్ నాగాశిరోమణి, హెచ్ ఈ ఓ భాస్కరరావు, సూపర్ వైజర్లు లంకా కొండయ్య, లతాశ్రీ, నర్సింగ్ ఆఫీసర్ ఈశ్వరి లక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు ల్యాబ్ టెక్నీషియన్ నస్రత్, ఫార్మాసి ఆఫీసర్ అమృత్, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హై కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ జంగా నవీన్ రెడ్డి మనీషా రెడ్డి ల పెళ్లిరోజు వేడుకలు



**మధిర ప్రజా జ్యోతి** మధిర ఐ కేర్ హాస్పిటల్ నందు మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మరియు సభ్యులు అందరూ కలిసి హైకేర్ హాస్పటల్ జంగా నవీన్ రెడ్డి మనీషా ల పెళ్లిరోజు సందర్భంగా వారిని కలిసి పుష్పగుచ్ఛం మరియు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా ప్రముఖ ఉపాధ్యాయులు బూస కోటేశ్వరరావు విశ్రాంత ఉపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు లెక్చరర్ ఆల ప్రసాద్ గారు మాట్లాడుతూ మధిరలో కార్పొరేట్ హాస్పటల్ స్థాయి సకల సౌకర్యాలతో అతి తక్కువ తక్కువ ఖర్చుతో అధునాతన చికిత్సలు చేస్తూ అందరి అభిమానాలు చూరగొన్న జంగా నవీన్ రెడ్డి గారికి ఐ కేర్ హాస్పిటల్ ఎండి ప్రవీణ్ రెడ్డి గారు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారు ఇటువంటి పెళ్లి రోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని వారు మధిర ప్రాంత పేద ప్రజలకు సేవలు అందిస్తూ కలకాలం వారి సేవలు కొన సాగాలని కోరుకుంటూ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు జంగా శ్రీనివాస్ రెడ్డి మహంకాళి శ్రీనివాసరావుఇన్ స్టైల్ రాము గొల్లపల్లి శ్రీనివాస్ చారి యరమల కోటిరెడ్డి షేక్ జానీ శాఖమూడి బ్రహ్మయ్య కొత్తూరు నరసింహారావు కొల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# మధిర పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ఆకస్మిక పర్యటన

22వ వార్డులో క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన
యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశం.

**మధిర ప్రజా జ్యోతి** మధిర మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత మంగళవారం విస్తృతంగా పర్యటించారు. వార్డులో నెలకొన్న స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఆమె ఈ పర్యటన చేపట్టారు.చైర్‌పర్సన్ వెంట మున్సిపల్ కమిషనర్ కె.శామ్యూల్ పాల్,మున్సిపాలిటీకి చెందిన వివిధ శాఖల అధికారులు ఉన్నారు.పర్యటనలో భాగంగా వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్య, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై ఆ వార్డు కౌన్సిలర్ దారా నాగార్జునను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ ఏరియాలో నల్లాల ద్వారా తాగునీరు రావడం లేదని గుర్తించి, వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, దెబ్బతిన్న డ్రైనేజీలలో పూడికతీత పనులను తక్షణమే చేపట్టాలని, దోమల బెడద నివారణకు వీధుల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ మరియు దోమల మందు పిచికారీ చేయాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం కలగకుండా చూడాలని



అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని సహించేది లేదని హెచ్చరించారు.ఎక్కడెక్కడ లైట్లు వెలగడం లేదో గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు.మున్సిపాలిటీలో ఏ సమస్య అయినా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి నిర్దేశిత గడువులోగా సమస్యను పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఈ పర్యాటనలో మున్సిపల్ వివిధ శాఖల అధికారులు, డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం





నేలకొండపల్లి గురుకులానికి పూర్వ వైభవం రావాలి
క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్న పాఠశాలకు అండగా పేరెంట్స్ కమిటీ
అవసరాలు తీర్చి.. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో నడిస్తే మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధ్యం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) అక్టోబర్: 6** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్ర వేదికగా నేలకొండపల్లి గురుకుల పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని, ఇక్కడ చదువుతున్న ప్రతి విద్యార్థినీ ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా విద్య, క్రమశిక్షణతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని గురుకుల పేరెంట్స్ కమిటీ పేర్కొంది. పాఠశాలపై వచ్చే ఆరోపణలు, అపోహల కంటే విద్యార్థుల భవిష్యత్తుకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరింది. నేలకొండపల్లి గురుకుల పాఠశాలలో మంగళవారం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గురుకులంలో చదువుతున్న విద్యార్థినులకు మంచి విద్యను అందిస్తూ, క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. గతంలో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలను ఆధారంగా చేసుకుని పాఠశాలకు చెడ్డపేరు వచ్చేలా ప్రచారం చేయడం వల్ల చివరికి నష్టపోయేది విద్యార్థులేనని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు రాజకీయాలు, వ్యక్తిగత విభేదాలకు వేదిక కాకూడదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల మధ్య ఏవైనా అభిప్రాయ భేదాలు ఉంటే వాటిని పాఠశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యార్థులకు పాఠాలు చెప్పడం, వారి ప్రతిభను వెలికితీయడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, పారిశుధ్యం, వసతి, భద్రత, విద్యా సామగ్రి, క్రీడా సదుపాయాలు తదితర మౌలిక అవసరాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు పేరెంట్స్ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్, పేరెంట్స్ కమిటీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలలోని వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులతో సమగ్రంగా మాట్లాడి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఆటంకం కలిగించే అంశాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరనున్నట్లు చెప్పారు. ఒక చిన్నారి మంచి భవిష్యత్తు కోసం గురుకులంలో అడుగుపెడుతుంది.. ఆ నమ్మకాన్ని నిలబెట్టడం అందరి బాధ్యత అని పేరెంట్స్ కమిటీ సభ్యులు అన్నారు. విద్యార్థినుల చదువుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి, క్రమశిక్షణతో పాటు విద్యా ప్రమాణాలను మరింత పెంచి, రాబోయే రోజుల్లో పాఠశాల నుంచి మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ రూపొందించాలని కోరారు. కావాలనే కొందరు విద్యార్థి సంఘనాయకులతో సమస్యలను సృష్టిస్తే వారిపై గురుకుల సెక్రటరీ, జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ జి. నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ప్రశాంతి, పేరెంట్స్ కమిటీ సభ్యులు బొడ్డు మల్లయ్య, భూక్య సుధాకర్, బొడ్డు నాగరాజు, పెదపాక సైదులు, భూక్య అమీన్, ఊటుకూరు లక్ష్మణ్, డి. శ్రీనివాసరావు, తంగిరాల నరసింహారావు, జి. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచభూతాల సాక్షిగా ఘనంగా వరుణ యాగం,వరుణ జపము...

ఈవో రెబ్బా వీరయ్య

**మద్దికేర:** మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామంలో వెలసిన శ్రీ భూదేవి శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి ఆలయంలో భారతదేశం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,కర్నూలు జిల్లా,పత్తికొండ నియోజకవర్గం,మద్దికేర మండలం, పెరవలి గ్రామం అంతటా విస్తారంగా వర్షాలు కురవాలని,పాడి పంటలు పండి అంతటా సుభిక్షంగా ఉండాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో పంచభూతాల సాక్షిగా వేద పండితుల మంత్రోచ్చారణతో ఘనంగా వరుణ యాగం,వరుణ జపము కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పారా రవికుమార్ సమక్షంలో,అర్చకులు కోమండూరి రంగనాథచార్యులు బృందం వేకువ ఝామున శ్రీ భూదేవి శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి మూలమూర్తులకు పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి,నూతన వస్త్రాలు,ఆభరణాలు ధరింపజేసి, విష్ణు సహస్ర నామార్చన, కుంకు మార్చనలు చేసి,గంధపుష్ప ధూపదీప నైవేద్యం సమర్పించి మంగళహారతి ఇచ్చారన్నారు. అనంతరం శ్రీ భూదేవి శ్రీరాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి, చక్రత్తాల్వార్ పెరుమాళ్ళ ఉత్సవ మూర్తులను కళ్యాణ మండపంలోకి వెంజేపుచేశారన్నారు.అర్చకులు హోమం వెలిగించి, వరుణ యాగం చేశారు.ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్ ఆలయానికి విచ్చేసి, యాగంలో పాల్గొని,పూర్ణాహుతి సమర్పించారని ఆయన తెలిపారు.పూర్ణాహుతి అనంతరం అర్చకులు నీటి డ్రమ్ములలో మునిగి వరుణ జపము చేశారన్నారు.అనంతరం అర్చకులు మహా మంగళహారతి ఇచ్చారు. వరుణ యాగం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు మధుసూదన ఆచారి,నరసింహ ఆచారి లు తీర్థప్రసాదాలు ఇచ్చి,ఆశీర్వాదం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జడ్పిటిసి వరలక్ష్మి,సాంబశివారెడ్డి,చిట్టెన్న, పురుషోత్తం చౌదరి,మనోహర్ చౌదరి, పత్తికొండ రూరల్ సీఐ పెద్దయ్య నాయుడు,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు నెట్టికంటయ్య,వెంకటగిరి, లక్ష్మీదేవి,మహాలక్ష్మి,ఈశ్వరమ్మ, శ్రీనివాసులు,నాగప్ప,గోపాల్, గ్రామానికి చెందిన భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


## పంచభూతాల సాక్షిగా ఘనంగా వరుణ యాగం,వరుణ జపము...

**మద్దికేర:** మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామంలో వెలసిన శ్రీ భూదేవి శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి ఆలయంలో భారతదేశం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,కర్నూలు జిల్లా,పత్తికొండ నియోజకవర్గం,మద్దికేర మండలం, పెరవలి గ్రామం అంతటా విస్తారంగా వర్షాలు కురవాలని,పాడి పంటలు పండి అంతటా సుభిక్షంగా ఉండాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో పంచభూతాల సాక్షిగా వేద పండితుల మంత్రోచ్చారణతో ఘనంగా వరుణ యాగం,వరుణ జపము కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పారా రవికుమార్ సమక్షంలో,అర్చకులు కోమండూరి రంగనాథచార్యులు బృందం వేకువ ఝామున శ్రీ భూదేవి శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి మూలమూర్తులకు పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి,నూతన వస్త్రాలు,ఆభరణాలు ధరింపజేసి, విష్ణు సహస్ర నామార్చన, కుంకు మార్చనలు చేసి,గంధపుష్ప ధూపదీప నైవేద్యం సమర్పించి మంగళహారతి ఇచ్చారన్నారు. అనంతరం శ్రీ భూదేవి శ్రీరాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి, చక్రత్తాల్వార్ పెరుమాళ్ళ ఉత్సవ మూర్తులను కళ్యాణ మండపంలోకి వెంజేపుచేశారన్నారు.అర్చకులు హోమం వెలిగించి,వరుణ యాగం చేశారు.ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్ ఆలయానికి విచ్చేసి,యాగంలో పాల్గొని,పూర్ణాహుతి సమర్పించారని ఆయన తెలిపారు.పూర్ణాహుతి అనంతరం అర్చకులు నీటి డ్రమ్ములలో మునిగి వరుణ జపము చేశారన్నారు.అనంతరం అర్చకులు మహా మంగళహారతి ఇచ్చారు.